జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 7 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 6



## పీఎం శ్రీ నిధులు సమర్థవంతంగా వినియోగించాలి

- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- పీఎం శ్రీ నిధుల వినియోగంపై సమీక్షించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పీఎం శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయ సమావేశ మందిరంలో పీఎం శ్రీ నిధుల వినియోగంపై సంబంధిత అధికారులతో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన 28 పీఎం శ్రీ పాఠశాలలకు నిధులు మంజూరు అయ్యాయని,వీటిని సమర్థవంతంగా వినియోగించు కుంటూ, పిల్లలకు మెరుగైన విద్యాబోధన అందే విధంగా చర్యలు చేపట్టాలని

మిగతా 2 లో...




# ఉప ఎన్నికల్లో మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలి

## మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

- ఎన్టీఆర్ పేరును ఉపఎన్నికల కోసం వాడుకోవడం సరికాదు మాజీ ఎంపీ నామ
- పార్లమెంట్ లోనే ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేశా మాజీ ఎంపీ నామ
- ఎన్టీఆర్ బాటలో నడిచిన నాయకుడు కేసీఆర్ మాజీ ఎంపీ నామ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక హైదరాబాద్ తెలంగాణ భవన్ లో గురువారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ అభిమాని గోపీనాథ్ అకాల మరణంతో వచ్చిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ అవకాశం ఇచ్చారని, మూడు సార్లు గోపీని ఆదరించినట్లే సునీత ను ఆదరించాలని జూబ్లీహిల్స్ ప్రజలను కోరారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరావు, కోనేరు కోనప్ప తదితరులుతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ చరిత్ర చూసినట్లయితే 1983 నుంచి ఎన్టీఆర్ విధేయుడిగా, నమ్మిన బంటుగా వున్న మాగంటి గోపీనాథ్ ఆయన చివరి శ్వాస వరకు వెంట వున్నారని, నాడు ఎన్టీఆర్ తర్వాత పేదలు, బడుగు బలహీన వర్గాలు కోసం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి మరల కేసీఆర్ వెంట నడిచారన్నారు. పదేళ్లల్లో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు

మిగతా 2 లో...




## యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన

### ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మమత మెడికల్ కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సెమినార్ కార్యక్రమానికి హజరైన ఏసీపీ మాట్లాడుతూ విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని, సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్ కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు.ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని,ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును

మిగతా 2 లో...

## పోష్, ఫోస్కో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- పోష్ చట్టం, ఫోస్కో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక పోష్ చట్టం–2013, ఫోస్కో చట్టం–2012 చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత

మిగతా 2 లో...




## ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను చేరుకోవాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- ఆయిల్ పామ్ పంట సాగుపై అధికారులకు నిర్వహించిన శిక్షణ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను చేరుకోవాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఖమ్మం జిల్లా ఉద్యానవన,సహకార శాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన అధికారుల శిక్షణ, అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను చేరుకోవడంపై అధికారులు దృష్టిసారించాలని అన్నారు. నష్టం ఎట్టి పరిస్థితుల్లో సంభవించడానికి ఆస్కారం లేని పంట ఆయిల్ పామ్ అని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు అధిక లాభాలు కల్గిస్తుందని అన్నారు. 76 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, దీని కోసం నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, జిల్లా ఉన్నతాధికారులు వివిధ చోట్ల పాల్గొంటారని అదనపు కలెక్టర్ తెలిపారు.రైతులకు మొదటి 3 సంవత్సరాల పాటు అంతర్ పంటల ద్వారా ఆదాయం లభిస్తుందని అన్నారు.అంతర్ పంటల సాగుపై రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. ఆయిల్ పామ్ పై పి.ఏ.సి.ఎస్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలని అన్నారు.పంట కోతలు ముగిసిన తర్వాత మరోసారి వరి, ఇతర పంటలు సాగు చేయకుండా ఆయిల్ పామ్

మిగతా 2 లో...

# యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన




(మొదటి పేజీ తరువాయి...)
ప్రమాదంలో పడే విధంగా వుంటుందని అన్నారు.విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని ఎవరైన ర్యాగింగ్ కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని సూచించారు.ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని కావున విద్యా సంస్థల యాజమాన్యం,అధ్యాపకులు,విధ్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పేర్కొన్నారు.చట్టాన్ని తెలుసుకొని భవిష్యత్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటి విద్యార్థినుల పట్ల సోదరభావంతో కలిసిమెలిసి విద్యనుఅభ్యసించాలని,అత్యుత్సాహానికి పోయి జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను చేరుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)
సాగు వైపు రైతులు ముందుకు వచ్చేలా చూడాలని, పి.ఏ.సి.ఎస్. ద్వారా కనీసం వేయి మంది రైతులు నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు.సోమవారం పి.ఏ.సి.ఎస్. చైర్మన్ లతో మరో మారు సమావేశం నిర్వహించాలని, రాబోయే గురువారం నుంచి ఫీల్డ్ లెవల్ లో పని చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు ఇంటికి ఇవ్వడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల స్టాక్ ఎప్పటి కప్పుడు పరిశీలించాలని, 48 గంటల ముందు సమాచారం అందిస్తేనే సకాలంలో గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాలకు అందించేందుకు వీలు ఉంటుందని అదనపు కలెక్టర్ అన్నారు.తేమ యంత్రాలు పని చేయని పక్షంలో వాపస్ చేయాలని అన్నారు. టార్ఫాలిన్ కవర్ లు పూర్తి స్థాయిలో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు వల్ల రైతులకు ఆదాయం పెరిగి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని, రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ పంటల సాగు జరగాలని లక్ష్యంతో బ్రాండ్ అంబాసిడర్ లాగా వ్యవసాయ శాఖ మంత్రి పని చేస్తున్నారని తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ పంట ప్రస్తుత సంవత్సరం విస్తరణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతులకు అవసరమైన ఆయిల్ పామ్ మొక్కలు అందిస్తూ పంట ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేసేందుకు ప్రైవేట్ కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు.వరి,మక్క,పత్తి, మిర్చి వంటి పంటల కంటే ఆయిల్ పామ్ సాగు అధికంగా లాభాలు ఉంటాయని అన్నారు. ఎకరం ఆయిల్ పామ్ పంటకు 51 వేల రూపాయల రాయితీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.రాబోయే 30 సంవత్సరాల పాటు ఈ పంటకు భారీ డిమాండ్ ఉంటుందని, ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత గురించి రైతులకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రస్తుత గ్రామీణ ప్రాంతంలో కోతుల సమస్య తీవ్రంగా ఉందని,కూరగాయలు,పండ్ల పంటలను కోతులు నష్టం చేస్తున్నాయని, ఆయిల్ పామ్ పంటకు కోతుల సమస్య, ప్రకృతి వైపరీత్యాల సమస్య ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్,సెరికల్చర్ డిడి ముత్యాలు, ప్యాక్ సెక్రెటరీస్, హార్టికల్చర్ అధికారులు,హార్టికల్చర్ ఎక్స్టెన్షన్ అధికారులు,ఫీల్డ్ కన్సల్టెంట్ ఆఫీసర్, సంబంధిత అధికారులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల్లో మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలి

మొదటి పేజీ తరువాయి...)
రాష్ట్రంలో,హైదరాబాద్ లో కనీవిని ఎరగని అభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పట్టణం లో అభివృద్ధి చూసే మొన్నటి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ ను గెలిపించారన్నారు. నాటి బిఆర్ఎస్ పాలనతో పోల్చి చూస్తే ఇప్పుడు వున్న ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల పాలనలో ఏమి చేయలేకపోయారన్నారు.ఎన్టీఆర్ పేరును ఉపఎన్నికల కోసం వాడుకోవడం సరికాదు.ఇప్పుడు కేవలం ఉపఎన్నికలు వచ్చాయని హైదరాబాద్ లో ఎన్టీఆర్ విగ్రహం పెడతామని మాట్లడుతున్నారు వారికి ఎన్టీఆర్ ఇవాళ గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు? ఒక పెద్ద మనిషి అయితే సత్తుపల్లిలో మూడు సార్లు గెలిచి అక్కడ ఎన్టీఆర్ విగ్రహం కూడా పెట్టలేదని,అదే సత్తుపల్లి లో నేను మాజీ ఎమ్మెల్యే సండ్ర కలిసి మొదటి సారి ఎన్టీఆర్ విగ్రహం పెట్టామన్నారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా తాను ఎంపీ, పువ్వాడ అజయ్ మంత్రి గా వున్నా సమయం లో ఖమ్మం నడి బొడ్డు లో 60 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని మేము పెట్టాం, ఎన్టీఆర్ చరిత్రను గ్రానైట్ పై రాయించమన్నారు. అయితే ఇప్పుడు ఎన్టీఆర్ చరిత్ర ఉన్న గ్రానైట్ రాళ్లను, లైట్లు తొలిగించారని ఇది చాలా బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఎన్టీఆర్ పేరు వాడుకుంటున్నారని వారికీ నిజంగా చిత్త శుద్ధి ఉంటే వెంటనే ఎన్టీఆర్ విగ్రహానికి తొలగించిన లైట్లు, చరిత్ర రాసిన రాళ్లు ఏర్పాటు చేయాలని నామ డిమాండ్ చేసారు.పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేశా –మాజీ ఎంపీ నామ జాతి మొత్తం తనవైపే ఉందని చెప్పడం సరికాదు.నామ తాను మొదటి సారి పార్లమెంటరీ పార్టీ నేత గా వున్న పదిహేనవ లోక్ సభ లో పోరాటం చేసి పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టించడం జరిగిందన్నారు. ఆనాడు ఎన్టీఆర్ రాజకీయ బిక్ష పెట్టినారు అని మాట్లాడిన వారు ఎన్టీఆర్ ను వీడి చంద్రబాబు నాయుడు దగ్గరకు పోయి, అక్కడ నుండి ఆయనను వదిలి కేసీఆర్ దగ్గరకు పోయి,మరల కేసీఆర్ ను వదిలి పెట్టి రేవంత్ రెడ్డి దగ్గరకు పోయారన్నారు. రాజకీయ అవకాశాల కోసం అన్ని పార్టీలు తిరిగిన వారు రేపు ఏ పార్టీలో ఉంటారో తెలియదు. ఇప్పుడు ఏమో జాతి గురించి మాట్లాడుతూ,సామాజిక వర్గం మొత్తం తనవైపే ఉందని చెప్పడం సరికాదన్నారు.రామోజీరావు ఒంటి పై చేయపడకుండా కేసీఆర్ చూసారు. కేసీఆర్ అందర్నీ అక్కున చేర్చుకున్నారని, తాను ఒకసారి కేసీఆర్, హరీష్ రావు దగ్గర వున్నప్పుడు రామోజీ రావును ఇబ్బంది పెట్టడానికి వేరే రాష్ట్రం నుండి కొందరు మఫ్టీలో వచ్చారని తెలిస్తే కేసీఆర్ అంగీకరించలేదని,తెలంగాణ రాష్ట్రం నుంచి ఎవరినీ తీసుకు వెళ్ళడానికి వీలులేదని కేసీఆర్ స్పష్టంగా చెప్పారన్నారు. ఆ రోజు మహానుభావుడు రామోజీ రావు ఒంటి పై చేయి పడకుండా కేసీఆర్ చేసారని, ఇది నేను కళ్లారా చూసానని నామ తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్ సమయంలో హైదరాబాద్ పట్టణం లో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి వలన చాలా మంది ప్రజలు కరెంట్ కోతలు, నీటి కష్టాలు లేని సురక్షితమైన ప్రదేశం హైదరాబాద్ లో ఉండాలని కోరుకునేవారన్నారు.ఇప్పుడు రెండేళ్ల కాంగ్రెస్ పాలన ఎలా సాగుతుందో అందరమూ చూస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం ప్రజల్లో ఒకడిగా అహర్నిశలు పని చేసిన మాగంటి గోపినాథ్ ను ఏ విధంగా ఆదరించి గెలిపించారో అదే విధంగా మాగంటి సునీతను మంచి మెజారిటీ తో గెలిపించాలన్నారు.

## ఉచితం, ఉత్తమ ఆఫర్ల వెనక దాగి ఉన్న మోసాన్ని గుర్తించాలి

- **వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఉచితం లేదా ఉత్తమ ఆఫర్లు వెనుక దాగి ఉన్న మోసాన్ని గుర్తించాలని ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కారుణకర్ ఆధ్వర్యంలో పోలీసులు ఖమ్మం బస్ స్టాండ్ లో ప్రయాణికులకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరగాళ్లు ప్రతిరోజూ కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు ప్రజల భద్రతకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వ్యక్తిగత అప్రమత్తత చాలా అవసరమని తెలిపారు. లాటరీ లేదా పెద్ద మొత్తంలో డబ్బు గెలుచుకున్నారని చెప్పే నకిలీ ఆఫర్లను నమ్మవద్దని, ఇలాంటి వాటి వెనుక వ్యక్తిగత సమాచారం లేదా డబ్బు కాజేసే ఉద్దేశమే ఉంటుందన్నారు.మేము సీబీఐ లేదా పోలీసులము మాట్లాడుతున్నాం అని చెప్పే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల డీపీ పెట్టుకుని వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చరీ కి తరలింపు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి గురువారం మధ్యాహ్నం 3గంటలకు ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ దగ్గర, ఎఫ్ సి ఐ బైపాస్ రోడ్డు, ఖమ్మం నందు మృతి చెంది ఉండగా, మృతదేహన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతదేహన్ని మార్చురి నందు భద్రపరచడం జరిగింది. అతని వయసు సుమారు 50–55 సం. ల మధ్య ఉండవచ్చు.ఎత్తు, సుమారు 5.8 అడుగులు, ఎరుపు రంగు కలిగి ఉన్నాడు, నిలువు గీతల చొక్కా,నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఈ మృతుని పట్ల ఎవరికి ఎలాంటి సమాచారము తెలిసినా వెంటనే ఖమ్మం త్రీ టౌన్ పోలీసులకు తెలియజేయగలరు.

## పీఎం శ్రీ నిధులు సమర్థవంతంగా వినియోగించాలి

(మొదటి పేజీ తరువాయి...)
అధికారులను ఆదేశించారు. పిఎంశ్రీ పాఠశాలలో క్రీడల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని,యూత్ ఎకో క్లబ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పిఎం శ్రీ పాఠశాలల్లో చదివే పిల్లలకు పరిశ్రమల విజిట్ తీసుకొని వెళ్లాలని, దీనికి సంబంధించి కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అవసరమైన వాహనాలు రవాణా శాఖ అధికారి సహకారంతో ఏర్పాటు చేయాలని అన్నారు.ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం క్రింద పాఠశాలల్లో వినూత్న కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్.రామకృష్ణ, మండల విద్యాధికారులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పోష్, ఫోస్కో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)
ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్ లకు పోష్ చట్టం 2013,ఫోస్కో చట్టం 2012 చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఉద్యోగ స్థలాల్లో మహిళలు రక్షణ కలిగి ఉండేందుకు పోష్ చట్టం' రూపొందించబడిందని, లైంగిక వేధింపులకు గురైన మహిళలు ఫిర్యాదు చేసేందుకు అంతర్గత కమిటీలు, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు.లైంగిక వేధింపుల సంఘటన జరిగిన 90 రోజుల్లో విచారణ పూర్తి చేయాలని, చర్యల్లో నిర్లక్ష్యం వహిస్తే సంస్థలకు జరిమానా విధించబడుతుందని వివరించారు.పిల్లలు లైంగిక వేధింపులకు గురికాకుండా రక్షించేందుకు 'పోస్కో చట్టం' రూపొందించా రని, దీని క్రింద పిల్లలపై లైంగిక వేధింపులు, దాడి, పోర్నోగ్రఫీ వంటి నేరాలకు కఠిన శిక్షలు ఉండడం, బాధిత పిల్లలకు వైద్య, మానసిక, విద్యా సహాయం అందించే బాధ్యత ప్రభుత్వానికి ఉందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిపివో విష్ణువందన, జిసిడిఓ తులసి, ఏపీవో శ్రీనివాస్, బాలల సంరక్షణ జిల్లా కోఆర్డినేటర్ సమీన్,జిల్లాలోని ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలలు,కళాశాలల ప్రధానోపాధ్యాయులు,ప్రిన్సిపాళ్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టి.యు.సి ఐ రాజకీయ తరగతులను జయప్రదం చేయండి : జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్




**సత్తుపల్లి నవంబర్06(ప్రజా జ్యోతి)** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు నవంబర్ 9వ తేదీన నేలకొండపల్లి మండల కేంద్రంలో వందమందితో నిర్వహించడం జరుగుతుందని, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు కార్మిక వర్గ కర్తవ్యాలు అంశాన్నిటి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు కేసూర్యం, భారత కార్మికోద్యమ చరిత్ర అంశాన్ని రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ, టియుసిఐ నిర్మాణం పని విధానం అంశాన్ని జిల్లా కార్యదర్శి జి రామయ్య బోధిస్తారని వారు తెలిపారు. కార్మిక వ్యతిరేక యాజమాన్య అనుకూ లమైన నాలుగు లేబర్ కోట్లను పార్లమెంట్లో ఆర్డినెన్స్ గా ఆమోదించడం వలన తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు 10 గంటల పని విధానం అమలు వలన కట్టు బానిసలుగా పనిచేయాల్సి వస్తుందని,కనుక తక్షణమే పది గంటల పని విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేబర్ డిపార్ట్మెంట్ తీసుకొచ్చిన జీవో నెంబర్ 12న వెంటనే ఉపసంహరించుకోవాలని దీనివలన కార్మికులకు వచ్చే ఇన్సూరెన్స్ ను కోత విధించడం పూర్తిగా నిరాకరించడం జరుగుతుందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో వెంకటేష్, బి. మురళికృష్ణ, పి. వెంకటేశ్వరరావు, ఏ. శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

- ఏన్కూర్ ఎస్సై




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** టీజీ ఆర్ జే సీ రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై ఏన్కూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్సై అవగాహన కార్యక్రమం సైబర్ నేరం జరిగిన గంటలోపు 1930 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని ఏన్కూర్ ఎస్సై సంధ్య తెలిపారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్ ,సందేశాలకు మీ బ్యాంకు వివరాలు,వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దన్నారు. ఫోన్ లో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ–కేవైసీ అప్ డేట్ వివరాలు అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, పాస్‌వర్డ్‌లను తరచుగా మార్చాలన్నారు.

# రామారావును హత్య చేసిన హంతకులను వెంటనే శిక్షించాలి...

- నిరసన గళంలో పాల్గొన్న కల్లూరు మండల సిపిఎం పార్టీ కమిటీ..




**కల్లూరు నవంబర్ 06 ప్రజా జ్యోతి** సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పార్టీ సీనియర్ నాయకులు సామినేని రామారావు హత్యను ఖండిస్తూ కల్లూరు లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జున రావు ,మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, ఐద్వా డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, రైతు సంఘం మండల కార్యదర్శి ముదిగొండ అంజయ్య ,మాట్లాడుతూ సామినేని రామారావును హత్య చేసిన దుండగులను ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క వెనకేసుకొస్తున్నారని విమర్శించారు. హంతకులను గుర్తించి పోలీసులు అరెస్టు చేయడంలో తాత్సారం చేస్తున్నారని హంతకులను కాపాడే ప్రయత్నం చేస్తూ రామారావు కుటుంబాన్ని హింసిస్తున్నారని ఆయన విమర్శించారు. సామినేని రామారావు హంతకులను వెంటనే అరెస్టు చేయాలని లేని పక్షంలో పోలీస్ స్టేషన్లు కమిషనరేట్ కార్యాలయం ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హంతకులను ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పోలీసులు కాపాడుతున్నారని దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజా సమస్యలు పరిష్కారం చేయటం చేతకాక ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న సిపిఎం పార్టీ నాయకులను కార్యకర్తలను హత్య చేస్తున్నారని ప్రజా సమస్యలు పరిష్కారం చేయటం చేతగానప్పుడు రాజీనామా చేయాలని అంతే కానీ హత్య రాజకీయాలకు పాల్పడితే సహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .పోలీసులకు ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్న దోషులను వెంటనే అరెస్టు చేయాలని కాపాడే ప్రయత్నం విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బట్టు నరసింహారావు,సామినేని హనుమంతరావు ,గంపల శ్రీనివాస్ రావు ,రేసు నాగేశ్వరరావు ,సామినేని వీరభద్రం ,నాయుడు నాగార్జున, చింతలపూడి పురుషోత్తం, రాజులపాటి రాజా రాములు, దోమతోటి పుల్లయ్య ,బీరవెల్లి బాబు, రావి వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ వార్డు మెంబర్ అచ్చమ్మకు నివాళులర్పించిన బీఆర్ఎస్ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి..



**తల్లాడ, నవంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు రెడ్డెం అచ్చమ్మ ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. గురువారం ఆమె దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె కుమారులు రెడ్డెం రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డిని పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, నాయకులు దగ్గుల శ్రీనివాస రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జి.వి.ఆర్, నాయకులు పెరిక నాగేశ్వరరావు చిన్నబ్బాయి, కేతినేని చలపతిరావు, సొసైటీ డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్ రెడ్డి, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# సిరిపురంలో విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించిన సామాజిక సేవకులు లతీఫ్..

- అభినందించి సన్మానించిన వైరా ఎస్సై రామారావు..



**వైరా, నవంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్):** వైరా మండలంలోని సిరిపురం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులకు సామాజిక సేవకులు టేకు లతీఫ్ పరీక్ష ఫీజు చెల్లించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైరా సబ్ ఇన్స్పెక్టర్ పుష్పాల రామారావు చేతుల మీదుగా పరీక్ష ఫీజు 2500 రూపాయలు విద్యార్థులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సోషల్ వర్కర్ లతీఫ్ ను ఎస్సై పుష్పాల రామారావుని శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఉపాధ్యాయ బృందం వైరా ఎస్సై కలసి గత రెండు సంవత్సరముల నుండి పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు కట్టుచున్న సోషల్ వర్కర్ లతీఫ్,ను అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్స్ గుంటుపల్లి రాజేశ్వరి , కొత్తపల్లి, ప్రమీల, ఆర్టీసీ కండక్టర్ షేక్ సైదా , షేక్ నూర్జహా , షేక్ కతీజా బి పాల్గొన్నారు.



# దశ దిన కర్మలో పాల్గొన్న కల్లూరు ఏఎంసి చైర్మన్



**కల్లూరు, నవంబర్ 6, ప్రజాజ్యోతి** కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.వి.ఆర్ తనయుడు కొడవటి వెంకట శేషసాయి ప్రేమ్ కుమార్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించిన కల్లూరు ఏఎంసి చైర్మన్, కల్లూరు మండల కాంగ్రెస్ శ్రేణులు. అనంతరం కె. వి.ఆర్ ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, తక్కిళ్లపాటి దుర్గాప్రసాద్, బత్తుల రాము, మంచ వెంకటేశ్వరరావు, బొప్పెన శ్రీనాథ్ ఎనుముల రాము, మూకర విజయ రావు, పసుపులేటి శ్రీనివాసరావు, వేము దినకర్, మేకల రవి, దామల సురేషు, బాలశౌరి, రామకృష్ణా,రెడ్డి కొర్ర నరసింహారావు, శ్రీనివాసరావు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం: వై. ప్రకాష్



కారేపల్లి, నవంబర్ 6, ప్రజా జ్యోతి: సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ ఒకటి నుండి తొమ్మిదో తారీకు వరకు అమర వీరుల సంతాప సభల నిర్వహణ పిలుపులో భాగంగా గురువారం సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ గోవింద తండా లో అమరుడు కామ్రేడ్ కాలియా స్తూపం వద్ద పార్టీ జెండా ఎగురవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ దోపిడీ పీడన అసమానతలు లేని సమ సమాజం కోసం భూమి కోసం, భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ఎంతోమంది వీరులు వీరవనితలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణపాయంగా అర్పించినారని వారి ఆశయ సాధనలో మనమందరం పయనించినప్పుడే మనం వారికి ఇచ్చే నిజ మైన నివాళ్ళని, వారు చూపిన మార్గంలో మనమందరం పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్, బి వీరు, గోవిందు, గడ్డం వెంకన్న, నరేష్, సురేష్, సతీష్, ఎర్రయ్య, శివయ్య, నరసింహారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగదల్పూర్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ లను కలిసిన షేక్. మేహరాజ్..



తల్లాడ, నవంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్): చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని జగద ల్పూర్ కలెక్టర్ హరి సింగ్, పోలీస్ కమిషనర్ శరత్ కుమార్ లను తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా తల్లాడకు చెందిన షేక్. మెహరాజ్ (రోబో) కలిశారు. బుధవారం రాత్రి జగదల్పూర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో వారిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో కలెక్టర్ హరి సింగ్ శిక్షణ నిమిత్తం హైదరాబాద్ కు వచ్చారు. ఈ నేపథ్యంలో అక్కడ మేహరాజ్ కు పరిచయం కావడంతో ఇరువురు మధ్య సంబంధాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో చత్తిస్ ఘడ్ వెళ్లిన మెహరాజ్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసు కున్నారు. అనంతరం మేహరాజు మాట్లాడుతూ వారిద్దరిని కలవడం సంతో షంగా ఉందని అన్నారు.

## రైతు సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా నల్లమోతు మోహన్ రావు, రాజబాబు..



తల్లాడ, నవంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్): తెలంగాణ రైతు సంఘం సత్తుపల్లి డివిజన్ మహా సభ తల్లాడ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభ లో ముందుగా సీనియర్ నాయకులు సాయిని ప్రకాష్ రావు జెండా ఆవిష్క రించి మహాసభను ప్రారంభించారు ఈ మహాసభలో డివిజన్ అధ్యక్షులుగా నల్లమోతు మోహన్ రావు కార్యదర్శిగా రావుల రాజబాబు తో పాటు 17 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ మహాసభలో సత్తుపల్లి డివిజన్ నాయకులు సేలం పకీరమ్మ ముదిగొండ అంజయ్య మాదాల వెంక టేశ్వరరావు అర్వపల్లి గోపాలరావు అరవపల్లి జగన్ మోహన్ రావు కొత్త సత్య నారాయణ బాల బుచ్చయ్య పోర్టు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# గంగారం శ్రీమంతుడు మధుబాబు

- 150 కరెంట్ పోల్స్, వీధి దీపాలు ఏర్పాటు



సత్తుపల్లి, నవంబర్06, (ప్రజాజ్యోతి): గంగారం గ్రామంలో గల గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలు నుండి కరెంటు స్తంభాలు లేక, వీధి దీపాలు లేక, చీకటమయంలో ఉండగా, గ్రామ ప్రజలందరూ కలిసి ఆ గ్రామ అభివృద్ధి ప్రదాత అయిన, మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, దాసరి వెంకటరామిరెడ్డి ( చిట్టి నాయన ) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గ్రామస్తు లందరూ కలిసి ఆయన దృష్టికి కరెంటు సమస్య తీర్చాలని విన్నవించారు. స్పందించిన మధు బాబు గంగారం గ్రామంలో ఎన్ని కరెంటు పోల్స్ పడ తాయి, ఎంత వైరు కావాలి, దానికి కావాల్సిన మెటీరి యల్ మొత్తం ఎస్టిమేషన్ వేసి పంపాలని మధు బాబు యూత్ సభ్యులకు ఆదేశించారు. గురువారం గ్రామంలో 150 కరెంటు స్తంభాలు, దానికి సంబం ధించిన వైర్లు, వీధి దీపాలను ఏర్పాటు చేసి చక, చకా నిర్మాణ పనులను సాగించారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ గ్రామానికి ఏ అవసరం ఉన్నా తీరుస్తానని, నిరుపేదలకు అండగా ఉంటా నని, గతంలో గ్రామంలోని అనేక బజార్లలో ఎంతో దూరం నుంచి కరెంటు వైర్ తీసుకునే వాళ్ళని, ఇక నుంచి ఆ సమస్య లేకుండా గ్రామంలోని వీధిలైట్లు ఏర్పాటు చేయించి, గంగారం గ్రామాన్ని వెలుగు లతో తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామంలో ఇంతగా అభివృద్ధి చేస్తుంటే, ప్రజలు ఆయనను అభి నందిస్తూ, ఇలాంటి మంచి మనిషి గ్రామానికి చెందిన వారై ఉండటం మేము చేసుకున్న అదృ ష్టమని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యూత్ సభ్యు లందరూ గ్రామంలో ఎవరికైనా సమస్య వస్తే వెంటనే స్పందించి, తక్షణ సహాయాలు మధుబాబు ద్వారా అందిస్తున్నారు. యువత ఈ విధంగా ఉండటం గంగారం గ్రామానికి గర్వకారణంగా ఉంది.





## ఘనంగా వేంసూరు మండల సీఐటీయూ మహాసభ



వేంసూరు, నవంబర్06( ప్రజాజ్యోతి): కార్మికుల కష్టాన్ని కార్పొరేట్లకు కేంద్రం లోని బీజేపీ మోడీ సర్కారు దోచి పెడుతుందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు ఆరోపించారు. గురువారం వేంసూరులోని ఎర్ర రామయ్య భవనం వద్ద జీవమ్మ, స్వాతి, శేషయ్య, ఇబ్రహీం ల అధ్యక్షతన జరిగిన మండల సీఐటీయూ 08 వ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విఠల్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో కార్మికులు చికాగో నగరంలో ప్రాణాలర్పించి ప్రపంచ శ్రామిక వర్గానికి అందించిన అంతర్జాతీయ కార్మిక చట్టం రోజుకు 08 గంటల పని అని దానిని భారతదేశంలో నేడు మోడీ సర్కారు కాలరాస్తూ 14 గంటలకు పెంచి లేబర్ కోడ్ లు తెచ్చిందని కార్మికవర్గం చైతన్యవంతమైన పోరా టాలు చేసి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 3,4,5 తేదీలలో మెదక్ నగరంలో జరగనున్న సిఐటియు రాష్ట్ర మహాసభలలో, డిసెంబర్ 31, జనవరి 1,2,3 తేదీలలో విశాఖపట్నంలో జరగనున్న అఖిలభారత మహాసభలలో కార్మి కులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ప్రణాళికలు రూపొందించనున్నారని విఠల్ రావు తెలిపారు. అనంతరం పాల్గొన్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలో కార్మికవర్గం ఎదు ర్కొంటున్న సమస్యలపై, హక్కుల పరిరక్షణకు విజ్ఞానవంతమైన కార్మికోద్య మాలు గత 55 సంవత్సరాలుగా ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు మాత్రమే చేస్తుందని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు ఎదు ర్కొంటూ మండలంలో సంఘ పెరుగుదలకు మండల కమిటీ సభ్యుల సహకా రంతో కృషి చేశామని తెలిపారు. భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో పని చేసి సిఐటియును అగ్రగామిగా ఉంచడానికి శ్రమిస్తామని తెలిపారు. కార్మిక పోరా టాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు మోరంపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. ముందుగా సంఘం జెండా ను సీనియర్ నాయకురాలు వరకా సుశీల ఆవిష్కరించగ అమరవీరుల స్థూపానికి విఠల్ పుష్పాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మూడేళ్ల కాలంలో మరణించిన విప్లవ పోరాట యోధులకు రెండు నిముషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో: అంగ న్వాడీ, ఆశా, ఆటో, బిల్డింగ్, హమాలీ, డైలీ వేజ్, టైలరింగ్ సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలకు తోడ్పాటునందించిన కామ్రేడ్ రాములమ్మ.



కారేపల్లి, నవంబర్ 6, ప్రజా జ్యోతి: సింగరేణి మండలం చీమలపాడు ప్రాంతంలో జరిగిన పోడు కూలి మహిళ పోరాటాలకు తన జీవితాంతం తోడ్పాటు అందించిన ఉద్యమకారిణి చెవుల రాములమ్మ అని మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ కొనియాడారు. గురువారం చీమలపాడు లో సిపిఎం సీనియర్ నాయకులు రాచబంటి పుల్లయ్య అత్తగారు చెవుల రాములమ్మ సంస్మరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మెరుగు రమణ మాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య నిర్వహించే పోరాటాలలో ప్రముఖ పాత్ర పోషించిన ఘనత ఎర్రజెండా ఉద్య మాలకు చేయూతనిచ్చిన చెవుల రాములమ్మ జీవితం ధన్యమని ఆవిడ పేర్కొన్నారు. రాములమ్మ జీవితాంతం ఉద్యమకారుని గాని జీవించిందని ఆమె జీవితం అందరికీ ఆదర్శమని ఆమె స్ఫూర్తితో ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్య లపై మనం ఉద్యమాలు నిర్మించాలని అప్పుడే ఆమెకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని మెరుగు రమణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి, షేర్ లలితమ్మ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే. నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్రామారావు, మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు, వల్లబోయిన కొండలరావు, అజ్మీర శోభన్ బాబు, సీనియర్ నాయకులు రాచబంటి పుల్లయ్య, ఎరుపోతు భద్రయ్య, మన్యం బ్రహ్మయ్య, షేర్ వెంకటేశ్వర్లు, ఎస్ కే సైదులు, కొండం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

- ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం ఖమ్మం ఖానాపురం హవెలి పోలీస్ స్టేషన్ పరిధిలోని డైట్ కాలేజ్ విద్యార్థులకు ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఇతర సైబర్ నేరాలపై స్థానిక ప్రజలకు,యువతకు అవగాహన కల్పించారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్ ,సందేశాలకు మీ బ్యాంకు వివరాలు,వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దన్నారు. ఫోన్‌లో ఓటీపీ, అలాగే ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ–కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు.అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని,బలమైన పాస్‌వర్డ్‌లను తరచుగా మార్చాలన్నారు. నేరం జరిగిన గంటలోపు 1930 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# వేంసూరు జీవన జ్యోతి రైతు సంఘాన్ని విజిట్ చేసిన నాబార్డ్ డి డి ఎం సుజిత్ కుమార్



**వేంసురు :నవంబర్ 6 ప్రజాజ్యోతి** వేంసూరు మండలంలో రైతులు శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన వేంసూరు జీవన జ్యోతి రైతు ఉత్పత్తి దారులు సంఘాన్ని నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ విజిట్ చేయటం జరిగింది ఆయన మాట్లాడుతూ రానున్న సీజన్లో రైతులకు తక్కువ ధరలో విత్తనాలు పంపిణి చేయాలనీ రైతు శ్రేయస్సు కోరేలా పని చేయాలనీ అన్ని గ్రామాలలో సభ్యులను ఈ సంఘములో భాగస్వామ్యం పొందేలా చూడాలని చెప్పారు ఈ కార్యక్రమంలో కోర్డినేటర్ సుందరయ్య అధ్యక్షులు వీరయ్య, సరోజినీ,సి ఈ ఓ వెంకటేశ్వర్లు, ప్రసాద్, సుందర్రావు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన టౌన్ ఏసీపీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ను ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి సందర్శించారు. గురువారం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఏసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,.సీసీటీ ఎన్ ఎస్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు.పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు.పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు పిలుపు



**తిరుమలాయపాలెం, నవంబర్ 06, ప్రజా జ్యోతి :** భూమికోసం, భుక్తికోసం, పేద ప్రజల విముక్తికోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వీరులను స్మరించుకుంటూ పిండిప్రోలు గ్రామంలో గురువారం సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో సీనియర్ నాయకుడు గోకినపల్లి శేషయ్య సంతాప సభ నిర్వహించారు. సభకు పులిగుజ్జు వెంకటస్వామి అధ్యక్షత వహించగా మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కాలంలో భూమికోసం భూస్వాములను గ్రామాల నుండి తరిమికొట్టిన చరిత్ర కలిగిన పిండిప్రోలు గ్రామంలో శేషయ్య నాయకత్వంలో సాగిన ఉద్యమాలు చిరస్మరణీయమని తెలిపారు. శేషయ్య నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు నిబద్ధతతో పనిచేసిన ఆదర్శ కమ్యూనిస్టు కార్యకర్తగా ఆయన పేరు చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు ఇస్తానన్న నరేంద్ర మోడీ మాటలు ఇవాళ ప్రజలు గుర్తుంచుకోవాలని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలకు తూట్లు పొడిచిందని, ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల జీవన భృతి వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, మద్యం ఏరులై పారుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, వాటిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు రేపాకుల శివలింగం, తిమ్మిడి హనుమంతరావు, గోకినపల్లి లలితక్క, గోకినపల్లి సరోజిని, మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, నామ వీరభద్రం, ఆరంపల వెంకన్న, ఎడ్లపల్లి నవీన్, బానోత్ శంకర్, రాయిండ్ల చిరంజీవి, పొలేపొంగు ఉప్పలయ్య, మీగడ సత్యం, కత్తుల మల్లయ్య, పోతుగంటి సతీష్, రాయల్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించిన కూచిపూడి జగదీష్




**తిరుమలాయపాలెం, నవంబర్ 06, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని మాదిరిపురం వద్ద పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం సుబ్లేడు క్రాస్ రోడ్ సమీపంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల, పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ విద్యార్థులకు సైబర్ నేరాల రకాలపై, వాటి ప్రమాదాలపై వాటిని ఎలా ఎదుర్కోవాలో వివరిస్తూ విలువైన సూచనలు చేశారు. స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీలు వాడేటప్పుడు అత్యంత జాగ్రత్త అవసరమని, తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు. మల్టీ లెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఫేక్ కాల్స్, ఫేక్ మెసేజ్‌లు వంటి సైబర్ మోసాలు రోజురోజుకీ విస్తరిస్తున్నాయని, ముఖ్యంగా విద్యావంతులు ఈ నేరగాళ్ల బారిన ఎక్కువగా పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఎవరికైనా సైబర్ మోసాలు జరిగితే తక్షణమే 1090 లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. అవగాహనతోనే మోసాలను నివారించవచ్చని ఎస్సై జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కడియాల శిరీష జన్మదిన వేడుకలు...





**కల్లూరు నవంబర్ 06 ప్రజా జ్యోతి** కల్లూరు స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎన్ ఆర్ ఐ కడియాల శిరీష (యూ ఎస్ ఏ) జన్మదిన వేడుకలు ఘనంగా నిర వ్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నందు విద్యార్థులకు బుక్స్, పలకలు, స్టీల్ ప్లేట్స్ 120, తినుబండారాలు, పండ్లు విద్యార్థులకు అందించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టె మరియు పండ్లు పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు మాట్లాడుతూ దేవుడు అందమైన సమాజం మరియు జీవితం ఇచ్చాడు అలాంటి సమాజానికి మనం ఏమి చేస్తున్నాము అనేది ముఖ్యం అన్న సంకల్పంతో ఎక్కడో అమెరికాలో స్థిరపడి హైదరాబాదులో ఉన్న స్ఫూర్తి ఫౌండేషన్ లో ముఖ్య సభ్యురాలిగా భూమిక పోషిస్తూ ఇక్కడ ఉన్నత చదువులు చదివే ఎంతోమంది బీద బడుగు వర్గాల విద్యార్థులకు చేయూతను అందించడం గొప్ప ఉదార వ్యక్తిత్వం కలిగిన శిరీష మరియు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీవ్యాల్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వరక అక్షర, పాఠశాల ఉపాధ్యాయులు, వెంకటేశ్వరరావు, రమాదేవి, అనిత, వేణి విద్యార్థులు, వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, ఉబ్బన నాగరాజు, ఉబ్బన వేణు, వేము దినాకర్, ఎస్. దాసు, ఎన్. సిల్వ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, స్ఫూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధి దిశలో పిండిప్రోలు జూనియర్ కళాశాల బేష్



**తిరుమలాయపాలెం, నవంబర్ 6, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్య, నైపుణ్యం విద్యార్థులకు నేర్పించడంలో గొప్ప పురోగతిని సాధిస్తుంది మండల విద్యార్థులు చదువుతున్న కళాశాలలో చదువుతున్న విద్యార్థుల విషయమై తల్లిదండ్రులు విద్యా, నైపుణ్యాల విషయంలో పిండిప్రోలు కళాశాల భేష్ అని గురువారం నిర్వహించిన విద్యార్థుల ప్రయోగిక నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమంలో వారు కొనియాడారు అందులో భాగంగా కళాశాల ఒకేషనల్ విభాగం నూతన దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి అనుగుణంగా నిర్వహిస్తున్న ఆంధ్ర జాబ్ ట్రైనింగ్ (ఓజేటీ) కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులను కోర్సులకు సంబంధించిన వివిధ సేవా సంస్థలు, పరిశ్రమలకు తీసుకువెళ్లి అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ చదువుతో పాటు ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందుతూ భవిష్యత్తులో ఉపాధికి దారితీసే నైపుణ్యాలను అలవర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ పుస్తక జ్ఞానంతో పాటు ప్రయోగిక పరిజ్ఞానం కూడా విద్యార్థుల అభివృద్ధికి అత్యంత అవసరమని, ఓజేటీ కార్యక్రమాల ద్వారా వారు నేర్చుకుంటున్న విషయాలను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం కలుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా ఇలాంటి కార్యక్రమాల ద్వారా భవిష్యత్తులో ఉపాధికి ఉపయోగపడే అనుభవం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, అధ్యాపకులు చంద్రమౌళి, ఎన్ఎస్ఎస్ పిఓ నారాయణరావు, గోగినపల్లి వీరభద్రం, చామకూరి ఉపేందర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకి పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా

- కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి



**పాలేరు ఆర్సీ నవంబర్ 06 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని అగ్రహారం, నేలపట్ల, గట్టుసింగారం, మల్లేపల్లి, పెరిక సింగారం, రాజుపేట, రాజుపేట బజార్, ఈశ్వర మాదారం, నాయకన్ గూడెం, పాలేరు, కూసుమంచి, ధర్మ తండా, కేశవాపురం, చేగొమ్మ, పోచారం, నరసింహ గూడెం, కృష్ణాపురం, బోడియ తండా ,గైగొల్లపల్లి లాల్ సింగ్ తండా, చౌటపల్లి గ్రామాల్లో వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకు తెలంగాణ రాష్ట్రమంత్రివర్యులుపొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా కింద 10,000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారి మరణించిన 21 కుటుంబాలకు అందజేశారు. ఈకార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి , నేలకొండపల్లి సి డి స చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, నెలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్, నాయకులు జూకూరి గోపాలరావు, రామ సహాయం వెంకట్ రెడ్డి, మాదాసు ఉపేందర్, కంచర్ల పవన్ రెడ్డి, ఎడవెల్లి రామ్ రెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, ఉపేందర్ రామారావు, శోభన్, అంజిరెడ్డి, సుధీర్ రెడ్డి భీష్మాచారి, వీరన్న, లెలిన్, సురేష్, ముదిరెడ్డి కేశవరెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, దేగల మన్సూర్, వెంకన్న, వీరు, నరేష్, కోటేశ్వరరావు, కందుల రవి, నందిపాటి ఉపేందర్, పెద్దిరెడ్డి, చాట్ల సత్యనారాయణ, చాట్ల పరశురాం, వీరారెడ్డి, భారీ వీరభద్రం, కొండ మైపాల్, జనార్దన్ గౌడ్, విష్ణు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎర్రుపాలెం ఏ ఎస్ఐ కొత్తపల్లి చంద్రశేఖర్





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు మరియు సైబర్ నేరాలపై ఎర్రుపాలెం పోలీస్ శాఖ ఏ ఎస్సై కొత్తపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది సైబర్ నేరం జరిగిన గంటలోపు 1930 అనే టోల్ ఫ్రీ నంబర్కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercrime.gov.in ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని ఏ ఎస్సై తెలిపారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్ , సందేశాలకు మీ బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దన్నారు. ఫోన్లో ఓటీపీ, అలాగే ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ–కేవైసీ అప్డేట్ వివరాలు అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని,బలమైన పాస్వర్డ్లను తరచుగా మార్చాలనీ ఏ ఎస్ఐ చంద్రశేఖర్ సూచించారు అదేవిధంగా విద్యార్థులు ప్రజలు మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు బానిస కావద్దని అవి మన ఆరోగ్యాలతో పాటు మన జీవితాలను కూడా నాశనం చేస్తాయని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ లక్ష్మి ఉపేంద్ర కృష్ణ ఉపాధ్యాయులు టీవీలు ఎం సూర్యనారాయణ శ్రీనివాస రెడ్డి పి ఇ టి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలో మధ్యాహ్నం భోజన తయారు చేసే సిబ్బందికి ఉచిత రక్త పరీక్షల కార్యక్రమం ప్రారంభించిన డా. పృథ్వి రాజ్ నాయక్



**మధిర ప్రజా జ్యోతి** గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నూతన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు, డిప్యూటీ డి ఎమ్ & హెచ్ ఓ డాక్టర్ బి చంద్ నాయక్ సూచనల మేరకు మండల పరిధిలో పీహెచ్ సీ దెందుకూరు, వైద్యులు డాక్టర్ పృథ్వి రాజ్ పీపీ యూనిట్ వైద్యులు డాక్టర్ రాంమోహన్ నాయక్, డాక్టర్ వీర బాబు (పీహెచ్ సీ మాటూరు పేట )ఆధ్వర్యంలో పీహెచ్ సీ పరిధి లోని ప్రతి స్కూల్ లో మధ్యాహ్న భోజనం వండే కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా అన్ని రకాల రక్తపరీక్షలు చేశారు ఈ పరీక్షల్లో కిడ్నీ పని తీరు టెస్ట్, లివర్ ఫంక్షన్ టెస్ట్, టైఫాయిడ్ టెస్ట్ సీబీపి టెస్టులు నిర్వహించి టీ హబ్ కు పంపుతున్నారు. అదే విధంగా ఈరోజు మండలంలో వున్న అన్ని స్కూల్ కుక్ లకు వర్కర్ లకు పరీక్షలు మాటూరు పేట మరియు దెందుకూరు వైద్యశాలలో చేస్తారని డాక్టర్ పృథ్వి వివరించినారు. ఈ కార్యక్రమంనకు మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ రావు ఆయా స్కూల్ హెచ్ ఎమ్ లు పూర్తి గా సహకరిస్తున్నారని వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ ర్ వి వెంకటేశ్వర్లు హెచ్ఎస్ లంకా కొండయ్య,

## జూబ్లీ ఎన్నికల ప్రచారంలో మధిర బిఆర్ఎస్ నాయకులు



**మధిర ప్రజాజ్యోతి:** మాజీ ఎంపీ టిఆర్ఎస్ నాయకులు నామా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కోసం మధిర మాజీ మున్సిపల్ చైర్మన్ మొండితోక లతా జయకర్ దంపతులు బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని కోరుతూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ టౌన్ మరియు మండల అధ్యక్షులు పల్లెబోతుల వెంకటేశ్వరరావు రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగశెట్టి కోటేశ్వరరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి : ఎస్సై రమేష్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఖమ్మం టూ టౌన్ ఎస్ఐ రమేష్ అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సైబర్ నేరాలపై ప్రజలకు,క్రీడాకారులకు,యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న సాంకేతికతతో పాటు సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్,ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్న నేపథ్యంలో సోషల్ మీడియాలో వచ్చే లింక్లు ఓపెన్ చేయొద్దని అన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు.

## ఏ ఎస్ఐ కొత్తపల్లి చంద్రశేఖరను సన్మానించిన ఎర్రుపాలెం ఉన్నత పాఠశాల సిబ్బంది



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** స్థానిక ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ కొత్తపల్లి చంద్రశేఖర్ నీ ఎర్రుపాలెం ప్రభుత్వ పాఠశాల సీనియర్ ఆంగ్ల ఉపాధ్యాయులు టీవీలు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు మాదక ద్రవ్యాల పైన సైబర్ నేరాల పైన తనదైన శైలిలో అవగాహన కల్పించి ముఖ్యంగా మాదక ద్రవ్యాలు వలన కలిగే నష్టాలను వివరించి అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎర్రుపాలెం పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎం సూర్యనారాయణ సత్యనారాయణ రెడ్డి పి ఈ టి మారబత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు హైస్కూల్ లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణి





**పాలేరు ఆర్సీ నవంబర్ 6 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, బ్రీత్ హాస్పిటల్ ప్రముఖ వైద్యుడు డాక్టర్ గోపగాని సురేందర్ గురువారం పరీక్ష ప్యాడ్స్ లను పంపిణి చేశారు. తన పుట్టిన రోజు సందర్భంగా పరీక్ష ప్యాడ్స్ లను పంపిణి చేసినట్లు సురేందర్ తెలిపారు. పాఠశాలలో చదువుకుని డాక్టర్ అయ్యానని, ప్రభుత్వ పాఠశాలలో చదువు తల్లి ఒడి లాంటిదని చెప్పారు. విద్యార్థి దశలోనే కష్టపడి చదవాలని, తద్వారా మంచి భవిష్యత్త్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపగాని కమలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మల్లయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.